# అఫ్ఘానిస్తాన్ జాతీయ భద్రత సలహాదారుని భారత్ పర్యటన

నవంబర్ 10, 2015

భారత జాతీయ భద్రత సలహాదారుడు (NSA) శ్రీ అజిత్ కె. దోవల్ ఆహ్వానం మేరకు, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్తాన్ జాతీయ భద్రత సలహాదారుడు, Mr. హనీఫ్ ఆత్మార్ నవంబర్ 8-9, 2015 లలో భారత్ సందర్శించారు. NSA తో చర్చలు జరపటం తో పాటు, Mr ఆత్మార్ రక్షా మంత్రిని వెళ్ళి కలిశారు, విదేశాంగ కార్యదర్శి Dr S. జయశంకర్ తో సమావేశమయ్యారు ఇంకా ఇనిస్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలసేస్ లో ఓ చర్చ కార్యక్రమములో పాల్గొన్నారు.

ఓ ఐక్య, సార్వభౌమ, ప్రజాస్వామ్య, స్థిర మరియు సంపన్న అఫ్ఘానిస్తాన్ కొరకు భారత్ కున్న నిభద్ధతను మరియు ఇస్తున్న మద్దతును Mr. ఆత్మార్ తో చర్చల్లో భారత సహచరులు పునరుద్ఘాటించారు. భారత్ నుంచి వస్తున్న నమ్మకమైన మరియు వ్యూహించిన సాయము పై తమ దేశ నాయకత్వం యొక్క, వారి ప్రభుత్వం మరియు ఆఫ్ఘన్ ప్రజల మెచ్చుకోలును Mr. ఆత్మార్ తెలియచేసారు.

ఈ పర్యటనలో, ఇరు పక్షాలు ప్రాంతీయ భద్రత, ముఖ్యంగా ఈ ప్రాంత శాంతిని మరియు స్థిరతను బెదిరిస్తున్న తీవ్రవాదముపై చర్చలు జరిపారు. వారు ఇంకా భారత్ మరియు అఫ్ఘానిస్తాన్ ల మధ్య సహకారాన్ని పెంచి తద్వారా తీవ్రవాదం యొక్క అన్నీ రూపాలను ఎదుర్కొని తమ భద్రతను కాపాడుకొనేందుకు అఫ్ఘానిస్తాన్ యొక్క రక్షణ సామర్ధ్యాలను పెంచే మార్గాలను చర్చించారు.

న్యూ ఢిల్లీ
నవంబర్ 10, 2015